## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ మండలకేంద్రంలో సోమవారం అయ్యప్ప మాలాధరుల ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ మహోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు ఉన్న సమయంలో కొంత సమయాన్ని దైవ స్మరణకు కేటాయించాలని, దైవ స్మరణ చేసి సన్మార్గం పొందాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

## రేషన్ బియ్యం కోసం ఎదురుచూపులు..



**ప్రజాపక్షం /నందిపేట్ :** నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో రేషన్ బియ్యం కోసం కార్డుదారులు ఎదురుచూస్తున్నారు. ప్రతినెల ఒకటి, రెండో తేదీలలో చౌకధరల దుకాణంలో బియ్యంతో పాటు గోదుమ పిండి, బట్టల సర్ఫ్ పౌడర్‌లు డీలర్లు పంపిణీ చేసేవారు. కానీ ఎంఎల్ఎస్ పాయింట్‌లో హమాలీలు కూలీ రేట్లు పెంచాలని, ఇతర న్యాయమైన కోరికలు తీర్చాలని నిరవదిక సమ్మెకు దిగారు. దీంతో బియ్యం ఏ రేషన్ షాపునకు పంపిణీ కాలేదు. గ్రామీణ ప్రాంతాలలోఎన్నోపేద కుటుంబాలు ఈ సరుకుల కోసం ఎదురుచూస్తుంటారు. బయట కిలో బియ్యం రూ. 40పెట్టి కొనాలి. అందుకే చాలా కుటుంబాల వారికి రేషన్ బియ్యం కోసం కాపలా కాస్తుంటారు. హమాలీల సమ్మె ఎప్పుడు పరిస్కారం అవుతుందో తెలియదు. అప్పటి వరకు పేద కుటుంబాలు పస్తులు ఉండాల్సిందే.

**డిప్యూటి ఎంఆర్‌వో వివరణ:** హమాలీల సమ్మె కొనసాగుతుందని అందుకే సకాలంలో బియ్యం పంపిణీ కాలేదని డిప్యూటి ఎంఆర్‌ఓ వసంత్‌రావు అంటున్నారు. రెండు రోజుల్లో హమాలీల సమ్మె పరిష్కారం కావచ్చని, రేషన్ బియ్యం పంపిణీ పొడగిస్తామని చెప్పారు.

## పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ క్వార్టర్స్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. రూ.61లక్షల నిధులతో భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, సాధం అరవింద్, పాల్గొన్నారు.

## బోర్లు మంజూరు చెయ్యండి సారూ..




**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండల కేంద్రానికి చెందిన దళితులకు దళి పథకం ద్వారా వచ్చిన వ్యవసాయ భూములలో బోర్లు వెయ్యిలని సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కీ విన్నవించారు.భూములు వచ్చి 8 సంవత్సరలు అవుతున్న ఇంకా బోర్లు మంజూరు చెయ్యడం లేదని పలు మార్లు అధికారులు కు విన్నవించిన ఎటువంటి లాభం లేదని ఇప్పటికైనా దయచేసి బోర్లు మంజూరు చెయ్యగలరని మోర పెట్టుకున్నారు. సమావేశంలో లో గంగన్న నడిపేన్న నగేష్, చందర్ గంగాన్న ప్రసాద్ పాల్గొన్నారు.

## వలకి చిక్కిన 25 కిలోల చేప



**ప్రజాపక్షం/ఆర్మూర్:** మామూలుగా అయితే చిన్నపాటి జలాశయంలో, చెరువుల్లో 5 నుంచి 15 కిలోలల వరకు బరువు ఉన్న చేపలు దొరకడమే చాలా అరుదు. ఇది ఆషామాషీ చేప కాదు. ఎన్నాళ్ళు పెరిగిందో తెలియదు గానీ.. ఏకంగా 25 కేజీల బరువు ఉన్న చేప దొరికితే? చేపలు పట్టే మత్స్యకారుల్లో ఆ ఫీలింగ్ ఎలా ఉంటుంది? ఖచ్చితంగా వారు ఎగిరి గంతేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈ మాత్రం ఊహించని రీతిలో భారీ చేప దొరికింది. భారీ చేప వలకు చిక్కడంతో మత్స్యకారులకు కాసుల పంట పండింది. ఇది ఎక్కడో కాదు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని చేపూర్ చెరువులో ఓ మత్స్యకారుడి వలకు చిక్కింది. ఈ చెరువులో సోమవారం ఉదయం ఓ మత్స్యకారుడు వేటకు వెళ్ళాడు. ఆ సమయంలో అతడు విసిరిన వలలో 25 కిలోల చేప చిక్కింది. అది చూసి మత్స్యకారుడు షాక్ అయ్యాడు. వలకు చిక్కిన భారీ చేపను చూసి మురిసిపోయాడు. ఆ భారీ చేపను చేతిలో పట్టుకుని అక్కడ ఉన్న వారందరు ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. మరొకరు తన భుజంపై పట్టుకుని బాహుబలి మాదిరిగా ఫోజులు ఇచ్చాడు. ఈ భారీ చేప వలకు చిక్కడంతో విషయం తెలియడంతో చుట్టుపక్కన ఉన్న వాళ్ళు చేపను చూసేందుకు ఆసక్తి కనబరిచారు. చాలా మంది ప్రజలు చెరువు వద్దకు చేపను చూసేందుకు వచ్చారు. ఇంత పెద్ద చేప దొరకడం చాలా సంతోషంగా ఉందని మత్స్యకారులు తెలిపారు.

## విద్యార్థుల ధర్నా



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని అమ్దాపూర్ కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులు మా టీచర్లు మాకు కావాలంటూ సోమవారం ధర్నా చేపట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా కేజీబీవీ టీచర్లు సమ్మెలో ఉన్నారు. దీంతో ప్రభుత్వం విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తాత్కలికంగా ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమకు తమ టీచర్లే కావాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. బోధన్ ఎంఈవో నాగయ్య పాఠశాలకు చేరుకొని విద్యార్థులకు సముదాయించడంతో ధర్నా విరమించి తరగతి గదులకు వెళ్లారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/దండేపలి:** దండేపల్లి మండల లోని లింగాపూర్‌లో గల ఆదర్శ పాఠశాలలో ఐదు, ఆరవ తరగతులలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రామగిరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం కూడా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఈనెల 06 నుండి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ప్రవేశ పరీక్ష మార్చి 13వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, http/telanganams.cgg.gov.in/ ఈ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# 108 అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా 108 అంబులెన్స్‌ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనేప్రతి మండలానికి ఒక 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో బ్రహ్మాండంగా నిజాంపేట, రామయంపేట మండలాలను మరింత అభివృద్ధిపదంలో నడిపిస్తామన్నారు. అనంతరం నస్కల్ గ్రామానికి చెందిన వార్త జర్నలిస్టు పాతూరి నర్సింలు గౌడ్, అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వై వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, అబ్బా రెడ్డి, మోహన్ రెడ్డి, లింగం గౌడ్, బాజా రమేష్ గుమ్మల అజయ్, యూత్ మ్యాదరి రాజు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించడం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలి: ఎంఎల్‌సి కవిత



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:** బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎంఎల్‌సి కవిత పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంఎల్ఏ కోవలక్ష్మి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసులను దృష్టిలో ఉంచుకొని కెసిఆర్ ఆదివాసులకు అటవీ హక్కుల పట్టాలను అందజేశారని తెలిపారు. అదేవిధంగా వారిని అన్ని విధాలుగా ఆదుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత పది రోజులుగా సర్వశిక్ష సమగ్ర ఉద్యోగులు వారి డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ధర్నాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ పర్యటనలో జైనూరులో మండలంలో అత్యాచారానికి గురైన నీలబాయిని పరామర్శించి రూ. రెండు లక్షల ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విషతుల్యమైన ఆహారం తీసుకోవడంతో మృతి చెందిన శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవలక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ జడ్పి చైర్మన్ జనార్ధన్ రాథోడ్, సరస్వతి, రవీందర్, అలిబిన్, నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/మంచిర్యాలప్రతినిధి:** ష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయితీలోని వీరాంజనేయ గ్రామ సంఘం రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్దిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో 4,51,225 మంది ఓటర్లు

216528 పురుషులు, 234688 మహిళలు ఓటర్లు

ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సూచనల ప్రకారం, ప్రత్యేక సవరణ 2025 లో భాగంగా, మెదక్ జిల్లా పరిధిలోని 34మెదక్, 37నర్సాపూర్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 34మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 278 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, 1,04917 మంది పురుషులు, 1,15987 మంది మహిళలు, 04 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 220908 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 9 మంది పురుషులు, 1 మహిళ ఎన్ఆర్ఐ ఓటర్లు. 10 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లలో 87 మంది పురుషులు, 2 మహిళలు కలిపి 89 మంది ఉన్నారు. 37నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 308 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని 1,11611 మంది పురుషులు, 118701 మంది మహిళలు, 05 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,30317 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో ( 1) మంది పురుషులు ఎన్ఆర్ఐ ఓటరు ఉండగా, సర్వీస్ ఓటర్లలో 36 మంది పురుషులు, 02 మహిళలు కలిపి 38 మంది ఉన్నారు. మొత్తం జిల్లా వారీగా 216528 మంది పురుషులు, 234688 మంది మహిళలు, 09 మంది థర్డ్ జెండర్ కలిపి 451225 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 10 మంది పురుషులు, 1 మహిళ కలిపి 11 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 123 మంది పురుషులు, 04 మహిళలు కలిపి 127 మంది ఉన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల ప్రకారం, పై ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో, ఈఆర్ఓ కార్యాలయాల్లో, ఏఈఆర్ఓ తహసీల్దార్ కార్యాలయాల్లో, అలాగే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించారు. ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించుకోవాలని, ఏవైనా పొరపాట్లు లేదా మార్పులు అవసరమైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని లేదా అధికారిక ఎన్నికల వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సూచించారు.

## గంజాయి అల్ప్రాజోలం కాల్చివేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** వివిధ కేసులలో పట్టుబడ్డ గంజాయి, అల్ప్రాజోలం నిషిద్ధ వస్తువులను సోమవారం డీపీఓ కె.మల్లారెడ్డి ఆధ్వర్యంలో జక్రాన్‌పల్లి మండల కేంద్రం సమీపంలోని శ్రీ మెడికేర్ వద్ద ఎండు గంజాయి 548.15 కిలోలు, ఆల్ప్రాజోలం 3.353 కిలోలు మొత్తం 58 లక్షల 15 వేల వరకు ఉంటుందనితెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని జీవితాన్ని పాడు చేసువద్దని తెలిపారు.



## మునిసిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్‌అర్బన్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమస్యలను వెంటనే తీర్చాలని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని ఎఐటియుసి మునిసిపల్ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎఐటియుసి కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో పారిశుద్య కార్మికులను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజా పాలన అందిస్తామని కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కార్మికులు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. పన్నెండు నెలల కాంగ్రెస్ పాలనలో ఇంతవరకు ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి సర్కారు అమలు పరచలేదని అన్నారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు వై.ఓమయ్య మాట్లాడుతూ మునిసిపల్ పర్మనెంటు కార్మికులకు సబ్బులు, నూనె, బట్టలు, కుట్టు కూలీ, చెప్పులు ఇవ్వాలని అన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి మునిసిపల్ కార్మికుల సమస్యలతో కూడిన డిమాండ్ల మెమోరాండాన్ని అందించి కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యలను తీర్చుటకై నివేదించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, ఎఐటియుసి జిల్లా మునిసిపల్ కార్మికుల ప్రధాన కార్యదర్శి పి.నర్సింగరావు, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు 26 రోజుల పని కల్పించాలి

కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** శివాజీ బీడీ యాజమాన్యం జిల్లాలో బీడీ కార్మికులకు నెలకు 26 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ ధర్నాలు ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ శివాజీ బీడీ యాజమాన్యం బీడీ కార్మికులకు 26 రోజుల పని కల్పించకుండా కేవలం పది రోజులు రోజుకు సగందినం పని మాత్రమే కల్పిస్తూ కార్మికులకు ఆర్థికంగా కార్మికులందరికీ నెలకు 26 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం,జిల్లాలో ఒకే బీడీ యజమాని రెండు రకాలుగా పని దినాలు ఇస్తుంటే కార్మికులు గందరగోళానికి గురి అవుతున్నారని,వారిని ఆదుకోవాలని కోరారు.పని కల్పించని ఎడల బీబీ,చుట్ట కార్మికుల చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కేవలం పది రోజులు పని మాత్రం దొరకడంతో పని లేక కార్మికులు ఆర్థికంగా నష్టపోతూ కుటుంబాల జీవనం గడపడం కష్టంగా మారిందని జిల్లాలో శివాజీ బీడీ యాజమాన్యం దాదాపు 25 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నారని కార్మికులందరికీ సమాన పని 26 రోజులుదినాలు కల్పించాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న,జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రామ లక్ష్మ ణ్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న జిల్లా నాయకులు కే.లక్ష్మి ,సుజాత లావణ్య సునీత రమేష్ గంగాధర్ గజ్జరాం,ముత్యం సత్యం గంగాధర్ సాగర్ పాల్గొన్నారు.




## సివిల్ సప్లయి హమాలీల కలెక్టరేట్ ముట్టడి




**ప్రజాపక్షం/నిజామాబాద్‌అర్బన్:** రాష్ట్ర వ్యాప్తంగా ఆరురోజులుగా సివిల్ సప్లై హమాలీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, కార్మికులకు భయభ్రాంతులకు గురి చేస్తు ఎంఎవటి పాయింట్ల దగ్గర పోలీసులను పెట్టి బీహార్ వర్కర్లతో బియ్యం సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి సివిల్ సప్లై కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. సోమవారం సివిల్‌సప్లై కార్పొరేషన్ హమాలీల ఆరవ రోజుసమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల నుండి ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సివిల్ సప్లై కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ చౌహాన్ ఐఏఎస్ ఒకరే అయినప్పటికి పెరిగిన రేట్ల జీవో ఇచ్చే అధికారం ఆయనకే ఉన్నప్పటికి రేట్లు, వేతనాలను నాలుగు నెలల క్రితం పెంచడానికి అంగీకరించి జీవో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నా, సివిల్ సప్లై కార్పొరేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి మరియు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల వేతనాలకి, ప్రభుత్వ బడ్జెట్‌కు సంబంధం లేకున్నా ప్రభుత్వం జీవో ఇవ్వకుండా సంక్రాంతికి ప్రజల్ని పస్తులుంచే ప్రయత్నం చేస్తున్నట్టుగా కమిషన్ నిర్వాకముందన్నారు. ఇప్పటికైనా వెంటనే జీవోను విడుదల చేసి సమ్మెను విరమింపజేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించి కమిషనర్‌తో చర్చించమని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి హనుమాండ్లు, సివిల్ సప్లై యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్, బాజన్న, బాబర్, రాజశేఖర్, వెంకటేష్, జిల్లా నలుమూలల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్‌డీఓ సాయ గౌడ్, నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, మెప్మా పీడీ రాజేందర్, ఇన్‌చార్జీ డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను, పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 85 దరఖాస్తులు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** నేటి ప్రజావాణి కార్యాక్రమానికి 85 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగాఅధికారులు విధులు నిర్వహించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. ఆర్జీలు అన్నింటిని తక్షణమే పరిష్కరించి సంబందిత అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పద్మజ, రాణి, రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



